బైక్ అదుపు తప్పి యువకుడి మృతి

ఎదులాపురం, అక్టోబర్ 13 : ఆదిలాబాద్‌లో మావల సమీపంలోని జాతీయ రహదారిపై బైక్ అదుపు తప్పి యువకుడు మృతి చెందిన ఘటన ఆదివారం తెల్లవారుజామున జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్‌లో భాగ్యనగర్‌కు చెందిన గట్లేవార్ గీతేశ్(22) తన స్నేహితులతో కలిసి బైక్‌పై వస్తుండగా ప్రమాదం జరిగింది. గీతేశ్ మృతి చెందగా స్నేహితులు బత్తుల నాగరాజ్‌కు తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా రిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. మరో మిత్రుడు అనిల్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

గుర్తు తెలియని వాహనం ఢీకొని..

దిలావర్‌పూర్, అక్టోబర్ 13 : నిర్మల్-బైంసా 61 జాతీయ రహదారిపై మండలంలోని సిర్గాపూర్‌లో గుర్తు తెలియని వాహనం ఢీకొని నిర్మల్ మండలంలోని అనంపేట కు చెందిన పోలీస్ బొర్రన్న (54) మృతి చెందాడు. దిలావర్‌పూర్ ఏఎస్ఐ భీంరావు తెలిపిన వివరాల ప్రకారం తన స్వగ్రామం అనంతరంపేట నుంచి దిలావర్‌పూర్ వైపునకు బైక్‌పై వెళ్తుండగా అతివేగంగా అ జాగ్రత్తగా నడుపుతున్న గుర్తుతెలియని వాహనం వచ్చి ఢీకొట్టింది. బొర్రనకు తలకు, ముఖానికి తీవ్ర గాయాలవడంతో నిర్మల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతి చెందాడు. మృతుడికి భార్య ఉన్నారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

చెరువులో పడి..

తానూర్, అక్టోబర్, 13 : మండల కేంద్రానికి చెందిన వాగ్మారే సాహెబ్‌రావు (40) ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్ఐ రమేశ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం శనివారం సాహెబ్‌రావు చెరువు వద్ద మధ్యాహ్నం కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడి భార్య కల్పన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్న ఎస్ఐ వివరించారు.

అడవి పందిని ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

బేల, అక్టోబర్ 13 : మండలంలో అడవి పంది ఢీకొన్న ప్రమాదంలో ఒకరి తీవ్ర గాయాలయ్యాయి. తిప్పా గ్రామానికి చెందిన గంభీర్ శనివారం బైక్‌పై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన అడవి పందిని ఢీకొన్నాడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు సమాచారం అందించగా అంబులెన్స్ ఈఎంటీ కోటేశ్ రాజు, పైలెట్ ముజాఫర్ బాధితుడిని రిమ్స్‌కు తరలించారు.

మాజీ మంత్రికి శుభాకాంక్షల వెల్లువ

ఎదులాపురం, అక్టోబర్ 13 : చెడుపై మంచి సాధించిన విజయాన్ని పురస్కరించుకొని దసరా పండుగను జరుపుకుంటామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. శనివారం దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ శ్రేణులు పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అజయ్, నాయకులు గండ్రత్ రమేశ్, రోకండ్ల రమేశ్, లింగారెడ్డి, మార్కెట్టి గోవర్ధన్, మెట్టు ప్రహ్లాద్, కుమ్ర రాజు, పరమేశ్వర్, జగదీశ్, రాజన్న పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

తలమడుగు, అక్టోబర్ 13 : మండలంలోని కజ్జర్, సాయిలింగి, కుచులాపూర్ తదితర గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ కుమార్, కన్వీనర్ తోట వెంకటేశ్, మాజీ ఉప సర్పంచ్ ప్రశాంత్, తిరుపతి, చందు పాల్గొన్నారు.

దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు

ఉట్నూర్,అక్టోబర్13: ఆదిలాబాద్ ఆత్మీయ సమ్మేళనం పర్యటనలో భాగంగా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబోజ్జు పటేల్‌ను ఆదివారం ఉట్నూర్‌లోని స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా పుష్ప గుచ్ఛం అందించి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బేల, అక్టోబర్ 13 : మండలంలోని మాంగ్రోడ్ గ్రామానికి చెందిన వాంఖడే జితేందర్ బుధవారం మహారాష్ట్రలోని కేలాపూర్ జగదాంబ మాత ఆలయానికి బైక్‌పై వెళ్లగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ బాధిత కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. అనంతరం కొగ్దూర్ గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ ఇంద్రశేఖర్, గణేశ్, పోతారాజ్, నవీన్, ఠాక్రే సందీప్, రాము బర్కడే, ఉప్పల్ వార్ నారాయణ, మోరేశ్వర్ ఉన్నారు.

బతుకమ్మ పాట సీడీ ఆవిష్కరణ

ఎదులాపురం, అక్టోబర్ 13 : తెలంగాణ సాంప్రదాయ పంగపై బతుకమ్మపై పాట చిత్రీకరించడం అభినందనీయమని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. వర్షిత్ ప్రొడక్షన్ శ్రీ లక్ష్మి మ్యూజికల్ వర్డ్ ఆధ్వర్యంలో సీడీని శాంతినగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దేవిదాస్, డైరెక్టర్ ప్రవీణ్, లిరిక్స్ ఎర్రమరాజు, తిరుపతి రాజు, దత్తు, నర్సమ్మ, స్వప్న పాల్గొన్నారు.

మాలలు ఐక్యంగా ఉండాలి

ఎదులాపురం, అక్టోబర్13 : మాలలు ఐక్యంగా ఉంటూ వారి హక్కులతో పాటు సమస్యల పరిష్కారానికి ముందుకు సాగాలని, తన అవసరం ఎక్కడున్నా ముందు వరుసలో ఉంటానని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం పట్టణ శివారులోని ఓ ఫంక్షన్ హాలులో మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్, సమాత సైనికల్ దళ్ అధ్యక్షుడు దిగంబర్, కన్వీనర్ నర్సయ్య, మాల సంఘం నాయకులు, ప్రతినిధులు కొప్పుల రమేశ్, బేర దేవన్న, ప్రహ్లాద్, మేకల మల్లన్న, సూరం భగవండ్లు, కిరణ్‌కుమార్, సుధాకర్, సుదీర్, సుదర్శన్, ప్రజ్ఞాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ స్వాగత తోరణానికి భూమి పూజ

తలమడుగు, అక్టోబర్ 13 : మండలంలోని బరంపూర్ గ్రామంలోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కొండపై వెలిసిన పురాతన శ్రీలక్ష్మీ గోదాదేవి సమేత వెంకన్న ఆలయానికి వెళ్తే మార్గంలో స్వాగతతోరణం ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కేదారేశ్వర్ రెడ్డి, కోశాధికారి మల్లేశ్, వీడీసీ అధ్యక్షుడు శ్రీనివాస్, మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సాయిలింగిలో హైమాస్ట్ లైట్ ప్రారంభం

తలమడుగు, అక్టోబర్ 13 : మండలంలోని సాయిలింగి గ్రామంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చొరవతో శనివారం రాత్రి హైమాస్ట్ లైట్ ప్రారంభించారు. హైమాస్ లైట్ ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

గోదాంతో మారుమూల రైతులకు మేలు

భీంపూర్, అక్టోబర్13: మారుమూల గ్రామీణ రైతులకు సహకార శాఖ గోదాంతో ప్రయోజనం చేకూరనుందని పీఏసీఎస్ డైరెక్టర్ ఏనుగు అశోక్‌రెడ్డి అన్నారు. ఆదివారం భీంపూర్ మండలం కరంజి(టి)లో రూ. 20 లక్షల అంచనావ్యయంతో నిర్మించనున్న గోదాం కోసం ఆయన నాయకులు , రైతులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీ నరేందర్, ఆకటి నరేందర్‌రెడ్డి, కొడిమెల దేవారెడ్డి, ఎం.కల్చాప్‌యాదవ్, నారాయణరావు దేశ్‌ముఖ్, దేరడ్డి వామన్, రాంలక్ష్మణ్ , కాడిగిరి చిన్నోడు, రైతులు ఉన్నారు.

రావణుడు ఆదివాసుల ఆరాధ్య దైవం

రావణాసుర వర్ధంతి జరుపుకుంటున్న ఆదివాసులు

ఎదులాపురం, అక్టోబర్ 13 : రావణాసురుడు ఆదివాసీల ఆరాధ్య దైవమని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గొడం గణేశ్ అన్నారు. శనివారం మావల మండలంలోని కుమ్రం భీం కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం రాజా రావణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిస్తూ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గొడం గణేశ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గొడం రేణుక, ఉపాధ్యక్షురాలు ఉయిక ఇంద్ర, తుడుందెబ్బ మావల మండలాధ్యక్షుడు వెడ్మ ముకుంద్, ఆదివాసీ నాయకులు కుమ్ర గోవింద్ రావ్, తొడసం ప్రకాశ్ పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

ఎదులాపురం, అక్టోబర్ 13 : ఆదిలాబాద్ పట్టణంలోని భాగ్యనగర్‌కు చెందిన 19 ఏళ్ల యువతి అదృశ్యమైనట్లు టూ టౌన్ సీఐ సీహెచ్ కరుణాకర్‌రావ్ తెలిపారు. శనివారం దసరా పండగ సందర్భంగా యువతి స్నేహితులకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మూడు క్వింటాళ్ల సోయాబీన్ చోరీ

తాంసి, అక్టోబర్ 13 : మండలంలోని బండల్ నాగాపూర్‌లో వెల్మ రాజారెడ్డి ఆరబెట్టిన మూడు క్వింటాళ్ల సోయాబీన్ ధాన్యాన్ని గుర్తు తెలియని ఎత్తుకెళ్లారు. రైతు ఫిర్యాదు మేరకు పోలీసులు ఆదివారం పరిశీలించారు. శనివారం అర్ధరాత్రి చోరీ జరిగి ఉంటుందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివరాం వెల్లడించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★ I, Mohammad husamoddin (Old Names) S/o. Mohammad Ekramoddin, R/o.H.No.6-4-101, Street : Arfathpura, Mandal: KORATLA-505326, District Jagtial, Telangana, Have Changed My Name as MOHAMMAD HUSSAM UDDIN

NTK-325721

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

ఖర్చత్: 91827 77671, 91827 77677

నేరడిగొండ : రావణుడి బొమ్మను దహనం చేస్తున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్

ఖానాపూర్‌లో..

నిర్మల్‌లో పూజలు చేస్తున్న ఎస్పీ జానకీ షర్మిల

అంబరాన్నంటిన దసరా సంబురాలు

నమస్తే నెట్‌వర్క్, అక్టోబర్ 13 : ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లోని అన్ని మండలాల్లో ఊరూరా దసరా వేడుకలు అంబరాన్నంటాయి. శనివారం ఉదయం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో వాహనాలు, పనిముట్లు, ఆయుధాలకు పూజలు చేశారు. అనంతరం జమ్మి చెట్లకు పూజలు చేసి జమ్మిని పంచుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో రామ్‌లీలా కార్యక్రమంలో భాగంగా రావణాసుర ప్రతిమలను దహనం చేశారు. కుటుంబ, బంధుమిత్రుల సమేతంగా విందులో పాల్గొన్నారు. ప్రజలకు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఆదిలాబాద్‌లో గాలిలోకి కాల్పులు జరిపి ఆయుధ పూజ ప్రారంభిస్తున్న ఎస్పీ గౌష్ ఆలం

ఆయుధ పూజల్లో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

ఎదులాపురం, అక్టోబర్ 13 : విజయదశమిని పురస్కరించుకొని ఏఆర్ హెడ్ క్వార్టర్‌లో ఆయుధ పూజ నిర్వహించారు. విజయానికి చిహ్నంగా గాలిలోకి జిల్లా ఎస్పీ గౌస్ ఆలం తుపాకీతో ఐదు రౌండ్ల కాల్పులు జరిపి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టికల్ డీఎస్పీ పోతారం శ్రీనివాస్, ఆర్ఐలు వెంకటి, మురళి, చంద్రశేఖర్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మల్ సాయుధ దళ కార్యాలయంలో..

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 13 : నిర్మల్ జిల్లా కేంద్రంలోని సాయుధ దళ కార్యాలయంలో విజయ దశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ జానకీ షర్మిల జమ్మి చెట్టు, పోలీసు వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోలీస్ పెట్రోల్ బంక్‌లో పూజలు చేసి 20 మంది ఉద్యోగులకు బోనస్ అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సూర్యనారాయణ, ఏఎస్పీ అవినాష్, సీఐలు ప్రవీణ్‌కుమార్, నీవన్, రామకృష్ణ, ప్రేమ్ కుమార్, రిజర్వ్ సీఐలు రాం నిరంజన్, శేఖర్, రమేశ్, రామకృష్ణ, ఆర్ఎస్ఐలు, సిబ్బంది తదితరులున్నారు.

ఆయుధపూజ, వాహన పూజ చేసిన ఎమ్మెల్యే

నేరడిగొండ, అక్టోబర్ 13 : నేరడిగొండలోని ఆయన నివాసంలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ శనివారం ఆయుధ పూజ, వాహన పూజలు చేశారు. తన స్వగ్రామంలోని జగదంబాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. దసరా సందర్భంగా జమ్మి చెట్టుకు పూజలు చేసి నేరడిగొండ పెద్ద హనుమాన్ మందిరంలో బంగారం సమర్పించారు.

చెడుపై మంచి సాధించిన విజయంగా దసరా..

నేరడిగొండలో నిర్వహించిన దుర్గామాత శోభయాత్రలో భక్తులతో కలిసి ఎమ్మెల్యే నృత్యాలు చేశారు. రాత్రి రావణాసుర బొమ్మకు నిప్పంటించి వేడుకల్లో పాల్గొన్నారు. నేరడిగొండతో పాటు తేజాపూర్, కుమారి, వడూర్ గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను సమీప వాగుల్లో నిమజ్జనం చేశారు.

ధర్మ పరిరక్షణకు కంకణ బద్ధులు కావాలి

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 13 : హిందూ ధర్మ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం విజయ దశమి సందర్భంగా మహాలక్ష్మీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బంగల్‌పేట్ ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన జమ్మిపూజ నిర్వహించి రావణాసూర దహనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకీ షర్మిల, విశ్వహిందూ పరిషత్ నాయకులు తదితరులున్నారు.

భైంసాలోని నర్సింహస్వామి ఆలయంలో..

భైంసా, అక్టోబర్, 13 : పట్టణంలో నర్సింహ స్వామి ఆలయంలో దసరా సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కిసాన్ గల్లీలోని సాయిబాబా ఆలయ సమీపంలో రావణదహనం నిర్వహించారు. సురభి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామారావు పటేల్, ఏఎస్పీ అవినాష్ కుమార్, పట్టణ సీఐ గోపి నాథ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పెండెపు కాశీనాథ్, డా. నగేశ్, తదితరులున్నారు. మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ తన నివాసంలో ఆయుధ పూజ చేశారు.

నాగోబా ఆలయంలో..

ఇంద్రవెల్లి, అక్టోబర్ 13 : దసరా సందర్భంగా మండలంలోని కెస్లాపూర్ నాగోబా ఆలయంలో మెస్రం వంశీయులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి నాగోబా ఆలయానికి తరలివచ్చారు. మెస్రం వంశీయుల పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్‌పటేల్ సమక్షంలో నాగోబా ఆలయంలో పూజలు చేశారు. ఆలయంలో జమ్మి ఆకులను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మెస్రం వంశీయులు చిన్నుపటేల్, బాధిరావ్, లింబారావ్, దేవ్‌రావ్, సోనేరావ్, శేఖర్‌బాబు, నాగ్‌నాథ్, తుకారాం, నాగోబా ఆలయ పూజారి మెస్రం షేకు, చిత్రు, తదితరులు పాల్గొన్నారు.

ఖాందేవుని ఆలయంలో..

నార్నూర్,అక్టోబర్13: దసరా సందర్భంగా తోడసం వంశీయులు నార్నూర్‌లోని ఖాందేవ్ పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ మాజీ చైర్మన్ తోడసం నాగోరావ్, రాజు పటేల్, తెలంగాణరావు పటేల్, బాపురావ్, కటోడాలు ఆనంద్‌రావు, మోతీరామ్, గంగారామ్, బండు, రామారావు, సోంజీ, పాండు, భీంరావు తదితరులున్నారు.



నాగోబా ఆలయంలో మేస్రం వంశీయుల పూజలు



పూజలు చేస్తున్న నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



నార్నూర్ : ఖాందేవ్ ఆలయంలో పూజలు చేస్తున్న తోడసం వంశస్తులు

'ఎమ్మెల్యే పాయల్ శంకర్ నియంతలా వ్యవహరిస్తున్నారు'

ఎదులాపురం,అక్టోబర్13: ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని ఆదిలాబాద్ తన సొంత జాగీరు అనుకుని తను ఒక జమీందారులా భావిస్తున్నాడని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. దివారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. దసరా వేడుకల ఆహ్వానపత్రికలో మాజీ మంత్రి జోగు రామన్న పేరు కాని పట్టణప్రథమ పౌరుడు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా తన పేరు కాని లేకుండా దసరా ఉత్సవాలు నిర్వహించడాన్ని ఆక్షేపించారు. మాజీ మంత్రి, మున్సిపల్ చైర్మన్లను ఆహ్వానించకపోవడం మున్నూరు కాపులను అవమానించడమేనన్నారు. గోపాల కృష్ణ మఠాధిపతి యోగానంద సరస్వతి రాంలీలా మైదానంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలను అడ్డుకోవడాన్ని తప్పు బట్టారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపల్లి నగేశ్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు మునిగేల నర్సింగ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మంచికట్ట ఆశమ్మ, కౌన్సిలర్లు కలాల శ్రీనివాస్, బండారి సతీశ్, సంద నర్సింగ్, ఆవుల వెంకన్న, నాయకులు పోరెడ్డి కిషన్, షకీల్, దొగ్గలి రాజేశ్వర్, తుడుం రాములు, ఎం.ఏ ఖయ్యూం, మానే శంకర్, మల్లయ్య,సోమన్న, రాజా లింగన్న తదితరులున్నారు

మున్సిపల్ చైర్మన్‌ను ఆహ్వానించక పోవడం సరికాదు

ఎదులాపురం, అక్టోబర్13:దశమి వేడుకల్లో భాగంగా దసరా మైదానంలో రావణ దహన కార్యక్రమానికి హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ఏకపక్షంగా వ్యవహరిస్తు పట్టణ ప్రథమ పౌరుడైన మున్సిపల్ చైర్మన్‌ను ఆహ్వానించక పోవడం సరికాదని మున్నూరుకాపు సంఘం తాలుక సంఘం అధ్యక్షుడు కాళ్ల విఠల్ అన్నారు. శనివారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. హిందూ ఉత్సవాల్లో ఇలా ఏకపక్షంగా వ్యవహరించడం ఉత్సవ సమితి అధ్యక్షుడికి తగదన్నారు.

వెళ్లి రావమ్మా దుర్గమ్మ తల్లీ..

- ఘనంగా దుర్గామాత విగ్రహాల నిమజ్జనం
- శోభాయాత్రలో ఆకట్టుకున్న భక్తుల నృత్యాలు

దిలావర్‌పూర్ : న్యూలోలంలో దుర్గామాత నిమజ్జనం

నిర్మల్‌లో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

పూజలు చేస్తున్న భూక్యా జాన్సన్‌నాయక్

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 13 : నిర్మల్ పట్టణంలోని 42 వార్డుల్లోని ఆయా మండపాల్లో కొలువుదీరిన దుర్గామాత విగ్రహాలను శోభాయాత్రలు నిర్వహించి స్థానిక చెరువులు, సోన్ వద్ద గోదావరిలో నిమజ్జనం చేశారు.

ఎంపీ నగేశ్ ఎమ్మెల్యే బొజ్జుపటేల్ పూజలు

ఇంద్రవెల్లి, అక్టోబర్13 : మండలకేంద్రంలోని రాధాకృష్ణ మందిరం, ప్రధాన్‌గూడ, బజార్‌గల్లీ, అందునాయక్‌తండా, ముత్నూర్, ధనోరా(బీ)గ్రామాల్లో దుర్గామాత నవరాత్రుత్సవాలు ఘనంగా ముగిశాయి. ఆదివారం రాధాకృష్ణమందిరం దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యే వెడ్మ బోజ్జుపటేల్, బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్, మాజీ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్, పీఏసీఎస్ చైర్మన్ మారుతిపటేల్‌డోంగ్రే, ఎస్ఐ దుబ్బాక సునీల్ పాల్గొని దుర్గామాతకు ముగింపు ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖ వ్యాపారి చింతావార్ సంతోష్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఏమాయికుంట గురుదేవ్ చెరువులో దుర్గామాత విగ్రహాలను నిమజ్జనం చేశారు.

దిలావర్‌పూర్ అక్టోబర్ 13 : దిలావర్‌పూర్, న్యూ లోలం, గుండంపల్లి, కాల్వ,సిర్గాపూర్ గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర కనుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా భక్తుల నృత్యాలు, కోలాటం ఆకట్టుకున్నాయి.

కుభీర్, అక్టోబర్ 13 : మండలకేంద్రం కుభీర్‌తో పాటు మండలంలోని పార్డి(కే), పార్డి(బీ), పల్సి, సిర్పెల్లి, సొనారి, మాలేగాం, బెల్గాం, నిగ్వ తదితర గ్రామాల్లో దుర్గా దేవీ విగ్రహాల నిమజ్జనాన్ని నిర్వహించారు.

తానూర్, అక్టోబర్, 13 : మండల కేంద్రం తానూర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం దుర్గమాతల నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించారు. అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రమేశ్ బందోబస్తు నిర్వహించారు.

బేల, అక్టోబర్ 13 : బేల మండల కేంద్రంతో పాటు చప్రాల, తదితర గ్రామాల్లో దుర్గాదేవి విగ్రహ నిమజ్జన వేడుకలను నిర్వహించారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

ముథోల్, అక్టోబర్, 13: ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. శనివారం మండలంలోని బోరిగాం గ్రామంలో రేణుక ఎల్లమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బ్రిడ్జీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ముథోల్ మండల అధ్యక్షుడు కోరి పోతన్న, నాయకులు తాటివార్ రమేశ్, మోహన్ రెడ్డి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధమ్మచక్ర పరివర్తన దివస్

ఇంద్రవెల్లిలో జెండా వందనం చేస్తున్న బౌద్ధ ఉపాసకులు

నమస్తే నెట్‌వర్క్, అక్టోబర్ 13 : అశోక విజయ దశమి వేడుకలను బౌద్ధులు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ లక్షలాది మందితో కలిసి దీక్షా భూమి వద్ద బౌద్ధ ధమ్మాన్ని స్వీకరించిన రోజును పురస్కరించుకొని యేటా విజయదశమి రోజున ధర్మచక్ర పరివర్తన్ దివాస్ నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పంచశీల జెండాలను ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ర్యాలీలో నృత్యం చేస్తున్న యువకులు

ఒమన్‌లో బతుకమ్మ సంబురాలు

ఒమన్‌లో బతుకమ్మ ఆడుతున్న తెలంగాణ మహిళలు

ఖానాపూర్, అక్టోబర్ 13: ఒమన్ దేశంలో ఇండియన్ సోషల్ క్లబ్ ఆఫ్ ఒమన్ ఆధ్వర్యంలో అమాల్ క్లబ్‌లోని వేదికగా శనివారం రాత్రి బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. నిర్మల్ జిల్లా ప్రాంత మహిళలతో పాటు ఇతర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ జిల్లాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నట్లు సంఘం కన్వీనర్ గుండేటి గణేశ్ 'నమస్తే తెలంగాణ'కు ఫోన్‌లో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒమన్ కో-కన్వీనర్ నూనె లక్ష్మణ్, కోర